నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఏవీఎం విద్యార్థి



నవతెలంగాణ- నకిరేకల్

జాతీయస్థాయి అంతర్ జిల్లా హ్యాండ్ బాల్ పోటీలకు పట్టణంలోని ఏవీఎం పాఠశాలలో 9వ, తరగతి చదువుతున్న జటావత్ కృష్ణుడు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్లు నిమ్మల శంకర్ గౌడ్. ఉపేందర్ తెలిపారు. ఈ నెల 17 నుండి 20 వరకు హైదరాబాద్లోని గచ్చిబౌల్ స్టేడియంలో జరిగే 2వ, జాతీయస్థాయి అంతర్ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల అధినేత కందాల పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ కందాల స్వప్న శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి అభినందించారు. వీరి ఎంపిక పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాంగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య హర్షం వ్యక్తం చేశారు.

షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి



నవతెలంగాణ -చిట్యాల

ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ, రైతు భరోసా కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం మేకల లింగయ్య స్మారక భవనంలో నిర్వహించిన రైతు సంఘం మండల మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు.ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం వానా కాలం,యాసంగి రెండు కార్లకు రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్‌లకు అనుకూలంగా, అన్నం పెట్టే రైతులకు వ్యతిరేకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. లడే రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మండల రైతు సంఘం నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,నెలికంటి నర్సింహా, మెట్టు నర్సింహా, సుర్కంటి మోహన్ రెడ్డి, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- పోలింగ్ కు రెండు రోజుల ముందే ప్రచారం బంద్
- 27న 200 కేంద్రాల్లో పోలింగ్
- మార్చి 3న ఓట్ల లెక్కింపు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మిగిలింది ఏడు రోజులే కావడంతో జోరుగా ప్రచారం ఊపందుకుంది. ఎన్నికలకు రెండు రోజులు ముందే ప్రచారం బంద్ చేయాల్సిన అవసరం ఉంది. వరంగల్ ఖమ్మం నల్లగొండ నియోజకవర్గంలో 12 జిల్లాలో. 191 మండలాల్లో 200 పోలింగ్ కేంద్రాలలో ఈనెల 27 ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 3 నుండి 10 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించారు , 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ జరిగింది.

బరిల 19 మందినిలిచారు . ప్రచారం జోరుగా సాగుతోంది ఎన్నిక. రోజు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని వేగాంతం చేశారు. ఫోన్ల ద్వారా పరిచయం ఉన్న వ్యక్తుల ద్వారా కలిసే ప్రయత్నం చేస్తున్నారు. అభ్యర్థులకు మద్దతిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు సమిష్టిగా ఎవరికి వారే గెలుపు తమదేనంటూ తాము మద్దతు ఇచ్చిన అభ్యర్థికి ఓటు వేయండి అని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. .

మొత్తం 23 నామినేషన్లు దాఖలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 3వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై 10 తేదీన ముగిసింది. మొత్తం 23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. 11వ తేదీన జరిగిననామినేషన్ల పరిశీలనలో ఒక అభ్యర్థి ఒక నామినే షన్ తిరస్కరణకు గురైంది. 22 మంది నామినేష న్లను ఆమోదించారు. 13వ తేదీ నామినేషన్ల ఉప సంహరణ రోజు ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించు



కున్నారు. వారిలో హైదరాబాద్ కొత్తపేటకు చెందినకోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా మున గాల మండలానికి చెందిన బండారు నాగరాజు, కోదాడ మండలం లక్ష్మీపురానికి చెందిన జి. కోటి రెడ్డి ఉన్నారు.

పోలింగ్ కు రెండు రోజుల ముందే ప్రచారం బంద్

పోలింగ్ కు రెండు రోజుల ముందే ప్రచారం బంద్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 25వతేదీ సాయంత్రం వరకే ప్రచారం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాన సంఘాల అభ్యర్థులు కొందరు ఇప్పటికే రెండు మూడు దఫాలుగా జిల్లాలనుచుట్టేశారు. సాధారణ ఎన్నికల తరహాలో ఎక్కడికక్కడ కళాశాలలు, సంఘాల వారీగా దావత్లనుఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. తమగెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీలుఇస్తున్నారు.

పోటీలో ఉన్న 19. మంది అభ్యర్థులువీరే..

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ లో భాగంగా 3గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు నిలిచారుఅలుగుబెల్లి నర్సిరెడ్డి, పులి సరోత్తంరెడ్డి, శ్రీపాల్రెడ్డి. పింగిళి, పూల రవీందర్, గాల్రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్.సుందర్రాజు, డాక్టర్ కొలిపాకవెంకటస్వామి, లింగిడి వెంకటేశ్వర్లు, అర్వస్వాతి, కంటె సాయన్న, పన్నాల గోపాల్‌రెడ్డి,ఏలె చంద్రమోహన్, చాలిక చంద్రశేఖర్, జంకిటి కైలాసం, జి.శంకర్, తలకోల పురుషోత్తంరెడ్డి, తాటికొండ వెంకటరాజయ్య, దామెరబాబురావు, బంక రాజు. బరిలో నిలిచారు. .

27న 200 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నిక.

ఖమ్మం- నల్గొండ-వరంగల్ నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాల్లో 191 మండలాల్లో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ముసాయిదా జాబితా ప్రకారం 25797 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుష ఓటర్లు 15వేల 483 మంది ఉండగా మహిళా ఓటర్లు పదివేల 314 ఉంది ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

మార్చి 3న ఓట్ల లెక్కింపు

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపును నల్గొండ సమీపంలోని అర్జాల బావి వద్ద ఉన్న మార్కెటింగ్ గోదాంలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను



నవతెలంగాణ -హాలియా

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసేంత వరకు ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహించాలని కేవీపీస్ జిల్లా అధ్యక్షుడు కోండేటీ శ్రీను అన్నారు. ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ మహాసభ సోమవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్‌లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయోరాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంకనం గట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి 1,28,650 కోట్లు ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, రవి నాయక్ ,కోరె రమేష్ నల్లబెల్లి జగదీష్,బుడిగపాక వర్షత్, నవీన్ సాయి కార్తిక్ శివ చరణ్ అంజలి పాల్గొన్నారు.

నిబంధనలను అమలు చేయని..
ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా మజీ కార్యదర్శి మల్లం మహేష్

నవతెలంగాణ- క్లాక్‌టవర్

పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాలలు నడుపుతున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు మల్లం మహేశ్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ అధ్యక్షుడు ఎంఏ .సైఫ్ తో కలిసి మాట్లాడుతూ పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలో విద్యాశాఖ అధికారుల నిబంధనలను తుంగలో తొక్కి జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటే జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రపోతున్నారని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ఇష్టం సారంగా ఫీజులు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యా వ్యవస్థకు మచ్చ చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలో కనీసం ప్రభుత్వ నిబంధనలను ఇలాంటి అమలు చేయడం లేదని విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించకుండా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో విద్యార్థుల రక్తాన్ని తాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా నడిపిన ఎస్పీఎస్ ఆర్ స్కూల్ సీజ్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మణి ప్రసాద్ , కృష్ణ వంశీ, యువరాజ్, హరీష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు .



సంతోష్‌కుమార్‌కు తెలంగాణ బిజినెస్ ఇన్నోవేషన్ అవార్డు

నవతెలంగాణ -పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన పాతనబోయిన సంతోష్ కుమార్ హైదరాబాదు నందు డిపార్క్ హోటల్లో ట్రైకన్ మీడియా నిర్వహించిన తెలంగాణ బిజినెస్ ఇన్నోవేషన్ అవార్డును సినీనటి ప్రముఖ హీరోయిన్ భూమిక చావ్లా చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు .ఈ అవార్డు ఏడిఎంఎస్ ఈ బైక్స్ తెలంగాణ డిస్ట్రిబ్యూటర్ గా ఉంటూ ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేశారు. అలాగే ,ఎలక్ట్రికల్ వాహనాలు వాడడం ద్వారా డబ్బు కూడా ఆదా చేసుకోవచ్చని తెలియజేస్తూ,అనతి కాలంలోనే సేల్స్ రంగంలో నూతన కురవడిని సృష్టించి రాష్ట్ర నలుమూలల 100కు పైగా షోరూమ్‌లను ఏర్పాటు చేసినందుకు,ఇవి బిజినెస్ ప్రపంచంలో కొత్త చరిత్ర సృష్టించినందుకు గాను ట్రైక్వాన్ మీడియా బెస్ట్ ఇవి డిస్ట్రిబ్యూటర్ అవార్డును అందజేశారు . ఈ సందర్భంగా వ్యాపారవేత్త అయినటువంటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయడానికి ఈ అవార్డ్స్ స్ఫూర్తి నిస్తుందని నూతనంగా వ్యాపార రంగంలో అడుగుపెట్టే యువ వ్యాపారవేత్తలకు మార్గదర్శకంగా ఉంటుందని తనకు అవార్డు అందించిన ట్రైటిల్ మీడియాకు అదేవిధంగా సినీనటి భూమిక చావ్లాకు ఈ అవార్డు అందుకోవడానికి ముఖ్య కార్య కారణమైనటువంటి ఏడిఎంఎస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.అవార్డు అందుకోవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-నల్లగొండ

నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో వై అశోక్ రెడ్డి , డీఆర్‌డీఏ పీడీ రాజశేఖర్ రెడ్డి , టీఎస్ఎంఈఈఎస్ఏ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ డాక్టర్. ఖాన్ , జిల్లా బాధ్యులు మహమ్మద్ అబ్దుల్ అలీమ్, కార్యదర్శి మహమ్మద్ మోయిస్ , ప్రొఫెసర్ సయ్యద్ అలీ, పర్వీన్ సుల్తానా, షకీరా బేగం, జాయింట్ సెక్రెటరీ గఫార్, అస్మా, ట్రెసారర్ పర్వేజ్ గపుర్జాయింట్ సెక్రటరీ అన్వర్ పాషా డాక్టర్. మహమ్మద్, హసన్ ,సంఘ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.



అన్నారంలో రక్తదాన శిబిరం

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ నియోజకవర్గ యువ నేత నల్లమోతు సిద్దార్థ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని అన్నారం గ్రామంలో కేవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాతోజు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత పెద్ద సంఖ్యల హాజరై రక్తదానాన్ని చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబునాయక్, తిరుపతమ్మ, శ్రీను, కరీం, బిక్షం, లింగంపల్లి చిరంజీవి, వీరారెడ్డి, బిక్షమాచారి, సత్యనారాయణ, నాగరాజు, చింటూ, శివ, సయ్యద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత : ఎమ్మెల్యే

నవతెలంగాణ- కేతపల్లి

ఆధ్యాత్మికతతో ప్రశాంతత లభిస్తుంది అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలంలోని కొర్లపాహడ్ గ్రామంలో గౌడ కులస్థుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ సురమాంభదేవి కంఠమహేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల కాంగ్రెస్ నాయకులు గుత్తా మాధవరెడ్డి ఎడ్ల ప్రవీణ్ భయ్యా అంజయ్య ఎడ్ల రమేష్ , గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



కేసీఆర్ జన్మదిన వేడుకలు



క్లాక్ టవర్

- కేక్ కట్‌చేసిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవ తెలంగాణ -క్లాక్ టవర్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని సోమవారం నల్లగొండ జిల్లాకేంద్రంలో పలు కార్యక్రమాలనుపెద్ద ఎత్తున నిర్వహించారు . ముందుగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎస్ఎల్బీసీ నందు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, జెడ్పీ మాజీ చైర్మెన్ బండారు నరేందర్ రెడ్డి, స్థానిక మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కేక్ కట్ చేసి కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు... సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మొక్కలను నాటారు, అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు, తర్వాత కేక్ కట్ చేసి కేసీఆర్ కు జిల్లా ప్రజల పక్షాన పార్టీ పక్షాన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ క్రమ క్రమంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలకు దూరం అవుతుందన్నారు. కేసీఆర్ ఆనవాళ్ళు లేకుండా చేస్తామన్న రేవంత్ రెడ్డికి గుణపాఠంగా తాము ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడెక్కడ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామో ఆ ప్రాంతాల్లో కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలు జరుపుతున్నామని తెలిపారు. దానిలో భాగంగానే, ఉదయమే యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని, భువనగిరి నూతన కలెక్టరేట్ వద్ద కేసీఆర్ జన్మదిన దినోత్సవ వేడుకలు చేశామని, అలాగే ఇక్కడ నల్లగొండలో మెడికల్ కళాశాల,వద్ద మిర్యాలగూడలో యాదాద్రి పవర్ ప్లాంట్, సూర్యాపేటలో మిషన్ భగీరథ్‌ల వద్ద జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్,రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మెన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీరా పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్, నిరంజన్ వలి, మాలే శరణ్య రెడ్డి,.. మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి, సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్.. మైనం శ్రీనివాస్, కంచనపల్లి రవీంద్రరావు బొజ్జ వెంకన్న, వంగాల సహదేవరెడ్డి, కొండూరు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీహిల్ కాలనీ లో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదిన వేడుకలకు సోమవారం మాజీ కౌన్సిలర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ..హిల్ కాలనీలోని ఎంఎల్ సి కోటిరెడ్డి నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరై మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పురుషోత్తం, సుందర్ రెడ్డి ,అల్లి పెద్దరాజు, నడ్డి లింగయ్య, హలీం, అంజాత్ ఖాన్ ,బండి రమేష్ ,జైపాల్ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, రాఘవరెడ్డి, జిలాని ,చంద్రమౌళి నాయక్ ,లక్ష్మణ్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్

నార్కట్‌పల్లి: సోమవారం పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకల్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మెన్ రేగట్టెమల్లికార్జున్‌రెడ్డి , మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య ,మాజీ మైనార్టీ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్ అలీ, బోయపల్లి శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి

పుస్తకాలు పెన్నులు పంపిణీ

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా చెరువుగట్టు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు , స్టేషనరీ సామగ్రిని చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్లా బాలకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలో కేఎం యువసేన ఆధ్వర్యంలో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో కేఎం యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ కృషి మరువలేనిది అన్నారు. పదేళ్ల పాలల్లో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రస్థాయిలో నిలిపారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మజ్జిగపు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, మాజీ పిఎస్ చైర్మన్ గోపాల్ రావు, గురువారావు,మాజీ సర్పంచ్ కృపాకర్ రావు, మాజీ పిఎస్వైస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, దైద జాన్సన్ రేగురి రాము, చిరుమర్రి నాగయ్య, పెదమం సైదులు, తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి

చిట్యాల : బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా సోమవారం మండలంలోని వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. పెద్దకాపర్తి గ్రామంలో గల తిరుమలనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,సింగిల్ విండో వైస చైర్మెన్‌మెండే సైదులు,పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య ,బీఆర్ఎస్ నాయకులు అరూరి శ్రీశైలం, మర్రి జలంధర్ రెడ్డి, ఏర్పుల గణేష్ ,జిట్టబొందయ్య,కన్నెబోయిన శ్రీశైలం,ఆగు అశోక్,ఆవుల ఆనంద్,రుద్రవరం యాదయ్య, బోలుగురు సైదులు, జిట్ట శేఖర్, ఉప్పలపల్లి నగేష్ గణేష్, ముజ్జు,పోకల రాములు, సాయి రెడ్డి ప్రతాప్ రెడ్డి, కంభంపాటి నరసింహ, కునూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల ఆధ్వర్యంలో,అదేవిధంగా మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో యువజన నాయకులు వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోటకూరి శంకర్,మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ,ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహ,వెంకటేశ్వరరావు,మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం,టౌన్ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య,మునగాల అంతిరెడ్డి,రాపోలు యాదగిరి కొలుకులపల్లి యాదయ్య,వెంకటరమణారెడ్డి,వనమాల మహేష్,గంట రవి,పరిపూర్ణ చారి,చాపల శ్రీకాంత్, పగడాల రఘు,తదితరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని వేడుకలు బీఆర్ఎస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు కొత్త పాటి సతీష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తోకల వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న గౌడ్, నకరికంటి రామలిగం, మాదగోని వెంకటేశం, సువర్ణ, నాగరాజు,గురునాథం, రామన్న, రామకృష్ణ, నగేష్, సత్తయ్య, శ్రీనివాస్, నర్సిరెడ్డి, శంకర్, దశరథ, సైదులు, శివ, వెంకన్న, శ్రీను, శ్రవణ్, సుధాకర్ రెడ్డి, గిరి, శ్రీకాంత్, లోకేష్, నరేష్, కరుణాకర్ రెడ్డి,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పాల్గొన్నారు.



చండూరు

గట్టుపై మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ అవ్వరు గీత శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, చేరిపెల్లి అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ లేక ప్రయాణికుల తిప్పలు



నవతెలంగాణ-మునగాల

మండలం లోని జాతీయ రహదారి వెంట బస్ స్టాండ్ సౌకర్యం లేక ప్రయాణీకులు తిప్పలు పడుతున్నారు. అనేక గ్రామాల ప్రజలకు రోడ్లపైన నిలువనీడలేదు.వానల కు ఎండలకు తిప్పలు పడుతు న్నారు.హైవే పై వున్న పది స్టేజీ ఎక్కడ కూడా సెల్టర్లు ఏర్పాటు చే యకపోవటం బాధాకరం. వెంటనే ప్రతి స్టేజీ వద్ద సెల్టర్లు ఏర్పాటు చేయాలి.

బట్టి విక్రమార్కని కలిసిన పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం ఆయన ఖమ్మం నుండి హైదరాబాద్‌కు వెళ్తూ మార్గమధ్యలో సూర్యాపేట జాతీయ రహదారికి అనుకోని ఉన్న రాజుగారితోట హెూటల్లో అల్పాహారం కోసం ఆగారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఊర రామూర్తి, మాజీ కౌన్సిలర్లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, ముదిరెడ్డి రమణ రెడ్డి, గట్టు శ్రీను, ఎడ్ల వీర మల్లు యాదవ్, వెంకన్న నాయక్, దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, ఫారూఖ్, తండు శ్రీను ఉన్నారు.

జన జాతర..



- జన సంద్రమైన పెద్దగట్టు
- లక్షలాదిగా తరలొచ్చిన భక్తులు
- బోనాలు, గంపల మొక్కులు, జంతు బలి
- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు రఘువీర్ రెడ్డి, ఈటల రాజేందర్, టూరిజం శాఖ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కలెక్టర్ దంపతులు.
- వసతుల కల్పనలో వైఫల్యాలు
- ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల తిప్పలు











నవతెలంగాణ-సూర్యాపేట

పెద్దగట్టు జన సంద్రమైంది. లక్షలాది మంది భక్తులు జాతరకు తరలొచ్చారు. దేవరపెట్టె తరలింపుతో ప్రారంభమైన జాతర సోమవారం అంగరంగ వైభవంగా సాగింది. లింగమంతులు, చౌడమ్మలకు బోనాలు, గంపల ప్రదర్శనలు చేసి మేకలు, గొర్రెల్ని బలిచ్చారు. యాదవ వంశీకులు సాంప్రదాయ పద్ధతుల్లో జాతర వేడుకలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని దురాజ్‌పల్లిలో లింగమంతుల స్వామి, చౌడమ్మల పెద్దగట్టు జాతర యాదవ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టింది. ఆదివారం రాత్రి దేవర పెట్టెను కేసారం నుండి దురాజ్‌పల్లికి తరలించడంతో జాతర ప్రారంభమైంది. సోమవారం తెల్లవారు జాము నుంచే భక్తులు స్నానాలు చేసి తలనీలాలు అర్పించుకున్నారు. దేవతలకు బోనాలు, గంపలతో ప్రదక్షిణలు చేశారు. లక్షలాది మంది భక్తులు కొంగు బంగారంగా కొలిచే లింగమంతుల స్వామి, చౌడమ్మలను దర్శించుకుని పూజలు చేశారు. అలంకరించిన గంపలు, నైవేద్యం వండిన బోనాలు, గొర్రెలు, మేకలతో ఊరేగింపుగా వచ్చారు. డప్పు చప్పుళ్లతో లింగా.. ఓ లింగా.. అంటూ శివనామస్మరణ చేస్తూ భక్తులు తన్మయత్వంతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. తెలంగాణ తోపాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛతీస్ ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్‌లకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీతంగా శివసత్తుల నృత్యాలతో, పూలు పసుపు, కుంకుమతో పూజించిన గంపలతో, డప్పు దరువుల శబ్దాలకు నృత్యలు చేస్తూ, ఓలింగా నామస్మరణాలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఇప్పటికే సుమారుగా 3 లక్షలపైగా రెండు రోజులలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పూజలు...

పెద్దగట్టు జాతరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు రఘువీర్ రెడ్డి, ఈటల రాజేందర్, టూరిజం శాఖ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ దంపతులు దురాజ్‌పల్లి పెద్దగట్టును సందర్శించి లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి డిసియంయస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్,పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్‌లు స్వాగతం పలికారు.

వసతుల కల్పనలో విఫలం..

జాతరకు లక్షలాదిమంది భక్తులు, సందర్శకులు తరలి వస్తారని ముందే అంచనా ఉన్నా జిల్లా స్థాయి అధికారులు సరైన వసతుల కల్పనలో విఫలమయ్యారు. ఐదు రోజుల పాటు జరిగే పెద్దగట్టు జాతరకు సోమవారం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. గట్టుపైన భక్తులు స్నానాలు చేసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వాటర్ వాల్స్ కొద్ది మందికే సరిపోయాయి.కొద్దిసేపు వాటర్ వాల్స్‌లో నీళ్లు రాకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. కొనేరులో మునిగి కొందరు స్నానాలు చేశారు.అక్కడి చెరువు నీళ్లల్లోనే భక్తులు స్నానాలు చేయాల్సి వచ్చింది. భక్తులు బట్టలు మార్చుకునేందుకు సరిపోను వసతుల్లేకపోవడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రత బాగా ఉండడంతో పిల్లలు, వృద్ధులు, సొమ్మసిల్లిపోయారు. మంచినీళ్ల వసతి కూడా సరిగ్గా లేకపోవడం వల్ల భక్తులు ఇబ్బందులు పడ్డారు. వాటర్ సప్లయి చేయించినా అవి భక్తుల అవసరాలకు సరిపోలేదు. గట్టు చుట్టూ దుమ్ము, ధూళితో ఇబ్బందులెదురయ్యాయి. వైద్య ఆరోగ్య శాఖ వారు ఏర్పాటు చేసిన 17 మెడికల్ క్యాంప్ లలో ప్రథమ చికిత్స సేవలు అందించటం తో పాటు అత్యవసర సేవల కోసం అంబులెన్సు సర్వీస్ కూడా అందుబాటులో ఉంచారు.మెడికల్ క్యాంపులో భక్తులకు సెలైన్ బాటిళ్లు ఎక్కించేందుకు వీలు లేకుండా పోయింది.

పురపాలక సంఘం పనులు భేష్..

గుట్ట కిందిభాగంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ నేతృత్వంలో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు చేయించారు. జెట్టింగ్ మిషన్ ద్వారా రక్తపు మరకలు కనిపించకుండా శుభ్రం చేశారు. అదేవిధంగా పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇది కాక శానిటైజర్స్ గుర్తించిన ప్రాంతాలలో ఉంచారు. దురాజ్ పల్లి జంక్షన్ నుండి గుడి చుట్టూ 8 జోన్‌లు ఏర్పాటు చేశారు. ఈ జోన్లలో పారిశుద్ధ్య పనులు చేయుటకు 3 షిఫ్టుల వారీగా డ్యూటీ లు వేశారు. షిఫ్ట్ ఒక్కంటికి 130 మంది పారిశుద్ధ్య కార్మికులను,48 బాక్స్ మొబైల్ టాయిలెట్స్ క్లినింగ్ కు షిఫ్ట్ కు 16 మంది స్కా వెంజర్లు, 7 పర్మినెంట్ టాయిలెట్లు క్లినింగ్ కు 14 మంది స్కావెంజర్లు నియమించారు..వీరితో పనులు చేయించుటకు గాను 12 మంది జవాన్లు,24 మంది సూపర్ వైజర్లు,24 మంది జోనల్ ఆఫీసర్లు ,ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, మరుగుదొడ్ల క్లినింగ్ పనులు పర్యవేక్షణ చేయుటకు ముగ్గురు ని నియమించారు. ఎప్పటి చెత్త అప్పుడూ డంపింగ్ చేయుటకు గాను షిఫ్టుకు 4 ట్రాక్టర్లను ఏర్పాటు చేశారు.

ట్రాఫిక్ ఆంక్షలతో తిప్పలు..

జాతరకు లక్షలాది మంది భక్తులు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులేర్పడ్డాయి. రెండు రోజుల పాటు ఎన్‌హెచ్-65పై వాహనాల్ని దారి మళ్లించినప్పటికి భక్తులు అవస్థలు పడ్డారు.కొన్ని వాహనాల్ని జాతర జరిగే ప్రాంతం నుంచే వదలడం వల్ల ట్రాఫిక్ స్థంభించి గట్టుకు చేరుకోడానికి గంటల సమయం పట్టింది. సుమారు మూడు కిలో మీటర్ల మేరకు హైవేపై వాహనాలు స్తంభించి పోయాయి.రెండు వేలమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినా వాహనాల్ని, భక్తుల్ని నియంత్రిచడంలో ఇబ్బందులేర్పడ్డాయి. పార్కింగ్ పాయింట్స్ గుర్తించినా వాహనాల్ని ఎక్కడ పెట్టించాలో శ్రద్ధ చూపలేదు. పైగా చార్జీలు వసూలు చేయడంతో అన్ని వాహనాలు గట్టు వరకు వెళ్లేందుకు తీసుకురావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.రోడ్డు కు ఇరువైపులా వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలం గా మారింది. యస్పీ సన్ ప్రీత్ సింగ్ జాతరలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.

భక్తుల నిలువు దోపిడీ..!

జాతరకు వచ్చిన భక్తుల్ని నిలువు దోపిడీ చేశారు. వేలం పాటలు పాడిన వస్తువుల విక్రయాల్లో అధిక ధరలు వసూలు చేశారు. కొబ్బరికాయ రూ.25 అమ్మాల్సి ఉండగా రూ.50 నుండి రూ.80 వరకూ విక్రయించారు. లక్షకు పైనే కొబ్బరి కాయలు అమ్ముడు పోయి ఉంటాయి. ఆర్టీసీ సంస్థ సూర్యాపేట బస్టాండ్ నుండి జాతర స్థలానికి పెద్దలకు రూ.40, చిన్నలకు రూ.20 వసూలు చేశారు. సాధారణ సమయంలో రూ.20 మాత్రమే చార్జీ వసూలు చేస్తారు. ఇక గుట్టపైన దేవాలయం తరుపున అమ్మే లడ్డులో వంద రూపాయలకు ఒక్క లడ్డు ఇచ్చిన అది కూడా సైజ్‌లో చిన్నగా ఉండడంతో పాటు నాణ్యత లోపించిందని భక్తులు విమర్శలు చేశారు.ఆట వస్తువులు, తినుబండారాలు, ఎగ్జిబిషన్ విషయంలోనూ విపరీతమైన ధరలు వసూలు చేసినా నియంత్రించని పరిస్థితి ఉంది. ప్రధానంగా కొంతమంది అధికారులకు పెద్దగట్టు జాతర పై అవగాహన లేకపోవడంతో అడుగడుగున వైఫల్యాలు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నాయి.

నేడు చంద్రపటం...

జాతరలో భాగంగా మంగళవారం చంద్రపటం వేస్తారు. లింగమంతుల దేవాలయం ఎదుట బైకాన్స్ పిండితో పటం వేస్తారు. యాదవ దేవతల చరిత్రల్ని వివరిస్తూ కథలు చెబుతారు. పటాల్ని ఎత్తిన సందర్భంగా పొటేల్‌ను బలిచ్చి బోన మొండి దేవతలకు నైవేద్యం పెడతారు. నేడు కూడా భక్తులు భారీగా తరలిరానున్నారు.జాతరకు వచ్చిన భక్తుల్లో చాలా మంది తప్పిపోయారు. తెల్లవారు జాము నుంచి రాత్రి వరకూ వందల సంఖ్యలో తప్పిపోగా వారి ఆచూకీ కోసం వెతికారు. మైక్ ద్వారా తప్పిపోయిన వారి సమాచారాన్ని ప్రకటించడంతో కొందరు బంధువుల వద్దకు చేరుకున్నారు.ఇక జాతర లో రెండురోజులలో తప్పిపోయిన 25 మంది చిన్న పిల్లలను శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో వారి తల్లితండ్రులకి అప్పగించారు.









ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ చివ్వెంల

కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. బండమీది చందుపట్ల గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిగా చిరకాలం గుర్తుండిపోతాడని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో పంటలు ఎండిపోకుండా రెండు పంటలకు ఎస్సారెస్పీ జలాల ద్వారా నీటిని రైతులకు అందించాడని ఇప్పుడు పంటలు ఎండిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శిగ వీరస్వామి, కేశబోయిన మల్లయ్య, పందిరి జాన్ రెడ్డి, శిగ శ్రీను, కోడి శోభన్, కోడి రవి, గుద్దేటి చిన్న వెంకన్న, చెరుకు నగేష్, లింగా రెడ్డి, కాసుల నర్సయ్య, ఇటుకుల సైదులు, కాశయ్య, గుండెబోయిన సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్త పాడె మోసిన కొప్పుల వేణారెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని రాజీవ్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పందిరి వెంకన్న సోమవారం మృతి చెందారు. అతడి అంత్యక్రియల్లో పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పాల్గొని పాడె మోశారు. పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని ఆయన మరోసారి నిరూపించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాలి



- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్

నవతెలంగాణ-కోదాడ టౌన్

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు గడుస్తున్నా నేటి వరకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ్మరకు చెందిన పలువురు రైతులు రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యానారాయణను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన పంటకు ప్రభుత్వం బోనస్ డబ్బులు ఇస్తామని ప్రకటించడంతో తామంతా సహకార సంఘాల ద్వారా ప్రభుత్వానికి ధాన్యం విక్రయించామని నేటికీ రెండు నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామినేని సతీష్, కనగాల పూర్ణచందర్ రావు, మాతంగి ప్రసాద్, మందారపు వెంకటేశ్వర్లు, సైదులు, వెన్నబోయిన శ్రీను, దంతాల గోపి,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలకు.. బీమా మెలిక

- ఇన్సూరెన్స్ పాలసీ చేయాల్సిందేనంటున్న బ్యాంకు అధికారులు
- బ్యాంకు చుట్టూ ప్రదక్షణలతో ఇబ్బంది పడుతున్న రైతులు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఇన్సూరెన్స్ చేస్తేనే కొత్తగా పంట రుణాలు ఇస్తామంటూ బ్యాంక్ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటి, రెండు ఎకరాలకు తమకు వచ్చే పంట రుణం రూ.30 నుండి రూ.60 వేలు అందులో రూ.6000 ఇన్సూరెన్స్ కింద కట్ చేస్తే తాము వ్యవసాయం ఎలా చేసేది అంటూ బ్యాంకు అధికారులను రైతులు వేడుకుంటున్న సంఘటనలు మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో చోటుచేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ అధికారులు రైతులు పంట రుణాల కోసం వెళితే చుక్కలు చూపిస్తున్నారు. తప్పనిసరిగా ఇన్సూరెన్స్ పాలసీ కడితేనే పంటరుణం ఇస్తామంటూ కచ్చితంగా చెబుతుండడంతో తప్పని పరిస్థితుల్లో రైతులు ఇన్సూరెన్స్‌కు సంబంధించిన కాగితాలపై సంతకాలు చేస్తూ పంట రుణాన్ని తీసుకుంటున్నారు. సర్కారు రైతుబీమా కింద రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అమలులో ఉందని, మీ బ్యాంకులో తమకు ఇన్సూరెన్స్ అవసరం లేదని రైతులు ప్రశ్నిస్తే.. మీకు రుణం ఇవ్వను అంటూ ఖరాఖండిగా చెబుతున్నారని ఆవేదన చెందుతున్నారు.

కొందరు రైతులు తాము ఇన్సూరెన్స్ పాలసీ చేయమని చెప్పడంతో వారిని బ్యాంక్ అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు బ్యాంకులోనే ఉండేటట్లు చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఇది తమ బ్యాంకు రూల్ అంటూ రేపు మీకు ఏదైనా జరిగితే గ్యారెంటీ ఏంది అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. బయట తమకు చాలా ఇన్సూరెన్స్‌లు ఉన్నాయని చెప్పినా, బ్యాంకులో ఉండాల్సిందే అంటూ ఇబ్బందులకు గురి చేయడంతో తప్పని పరిస్థితుల్లో రైతులు ఇన్సూరెన్స్ పాలసీ చేసి పంట రుణం తీసుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి ఇన్సూరెన్స్ పాలసీ లేకుండా పంట రుణాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇచ్చే విధంగా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

తప్పని పరిస్థితిలో ఇన్సూరెన్స్ తీసుకున్న: ఎల్లబోయిన రాజేంద్రప్రసాద్(రైతు)

మండల కేంద్రానికి చెందిన రైతు రాజేంద్రప్రసాద్ ఎస్బిఐ బ్యాంకులో పంట రుణం కోసం వెళితే రూ.20 వేల ఇన్సూరెన్స్ పాలసీ కడితేనే పంట రుణం ఇస్తాను అనడంతో తప్పని పరిస్థితిలో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం జరిగిందని తెలిపారు.

ఎస్బిఐ మేనేజర్ సృజన వివరణ:

ఈ విషయంపై బ్యాంకు మేనేజర్‌ను వివరణ కోరగా.. మాకు రూల్స్ ఉంటాయి. అయినా మేము ఎవరినీ బలవంతంగా పాలసీ చేయించడం లేదు. వారి ఇష్టంతోనే పాలసీలు చేస్తున్నాము.

లింగారెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

మండల పరిధిలోని ఏనుబాముల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు పబ్లిక్ క్లబ్ మాజీ సభ్యులు గుజ్జేటి లింగారెడ్డి 80. అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి లింగారెడ్డి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లింగారెడ్డి సార్ బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులకు కాకుండా సమాజానికి సైతం సామాజిక పాఠాలు నేర్పారని ఆయన తెలిపారు. ఎన్నో రాజకీయ పదవులు అవకాశాలు వచ్చినప్పటికీ లెక్కచేయకుండా సమాజానికి ఏదో ఒకటి చేయాలన్న తపన గల లింగారెడ్డి సార్ మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు జూలకంటి జీవన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,గంపల సుందర్, మట్టపల్లి గురువయ్య, లింగయ్య, తిప్పిరెడ్డి ఉపేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుజ్జేటి కాంత రెడ్డి, మల్లారెడ్డి, బొల్ల లక్ష్మా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ప్రయాణికులకు నిలువ నీడ కరువు

నవతెలంగాణ-నూతనకల్



మండల కేంద్రంలో ప్రయాణికులకు నిలువ నీడ కరువైంది. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో రాష్ట్రము ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మండల కేంద్రాలతో పాటు ప్రధాన రహదారిపై ఉన్న ఏ ఒక్క గ్రామంలో కూడా బస్సు షెల్టర్లను గత ప్రభుత్వం కానీ ప్రస్తుత ప్రభుత్వం కానీ కట్టించిన చరిత్ర లేదు. సుమారు 25 సంవత్సరాల క్రితం మాజీ శాసనసభ సభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు అన్ని గ్రామాలలో బస్సు సెంటర్లను నిర్మించి రోడ్ల నిర్మాణం చేపట్టారు. కానీ అతను కూడా మండల కేంద్రంలో బస్సు సెంటర్ కట్టించకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. సూర్యాపేట నుండి దంతాలపల్లి వరంగల్, హనుమకొండ, కరీంనగర్ వరకు వెళ్లే ప్రధాన రహదారి ఇటు మహబూబాబాద్ కు నిరంతరం మూడు జిల్లాల బస్సులు ప్రయాణం చేస్తుంటాయి. కానీ మండల కేంద్రంలో బస్సు షెల్టర్‌తో పాటు మరుగుదొడ్లు మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందుల పాలయితున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఒక నిర్ణీత ప్రదేశాన్ని గుర్తించి బస్సు సెంటర్‌తో పాటు మూత్రశాలలు మరుగుదొడ్లను నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బస్ షెల్టర్‌ను వెంటనే నిర్మించాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి



ప్రధాన రహదారిపై బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులకు ఎండకు ఎండి వానకు తడిసి అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. మూత్రశాలలు మరుగుదొడ్లు లేక మహిళా ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం వీటి నిర్మాణాలను పూర్తిగా విస్మరించింది. ప్రస్తుత ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే నిర్మాణం చేపట్టాలి.

కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా బోయిని ఝాన్సీ

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన బోయిని ఝాన్సీని సోమవారం కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు ఆమెకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు, కార్యకర్తలకు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలికి ధన్యవాదాలు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

గర్భిణులకు పౌష్టికాహార కిట్ అందజేత

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని గర్భిణులకు వేర్వేరుగా అధికారులు కిట్‌ను సోమవారం అందజేశారు దిలావర్‌పూర్‌లో 7 నెలల గర్భవతి ప్రవలికకు తహసీల్దార్ నాగదివ్య అందజేయగా చాడ గ్రామంలో 8 నెలల గర్భవతి గుర్రాల వైష్ణవికి జిల్లా పంచాయతీ అధికారి సునంద కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు తగు జాగ్రత్తలు సూచనలు తెలియజేసి ప్రభుత్వ దవాఖానలో కాన్పులు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చంద్రశేఖర్ ,కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.





పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం దుబ్బాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1999 నుండి 2022 వరకు చదవుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వవిద్యార్థుల సమావేశం నిర్వహించారు. వివిధ కారణాల వల్ల మృతి చెందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, సహవిద్యార్థులకు సంతాపం తెలుపుతూ ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ ఉపాధ్యాయులు మల్లేశం మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు నిర్వహించడం వల్ల సత్సంబంధాలు ఏర్పడతాయన్నారు. గ్రామస్తులు కూడా పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ పాఠశాలలో విద్య నేర్చుకుని వివిధ రంగాల్లో స్థిరపడిన వారిని చూసి ఆనందంగా ఉందని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి ఎక్కడెక్కడో ఉన్న మా ఉపాధ్యాయులను, విద్యార్థులను ఒక్క దగ్గర చేర్చినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులు నృత్యం చేస్తూ, ఆటపాటలతో ఎంతో ఉత్సాహపూరితంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది ఉపాధ్యాయులు, 22 బ్యాచ్‌ల 400 మంది పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, జానకిరాములు, ఆనంద్, లక్ష్మీ నారాయణ, హెప్సిబా, శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్, విజయలక్ష్మి, సురేష్ భిక్షం,భాస్కరాచారి, సత్తయ్య, వెంకటాచారి, రమేష్, చంద్రశేకర్, భూపాల్, రవి, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయవద్దని, వెంటనే రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరపక, పాలకవర్గం లేక గ్రామాలలో సమస్యలు పెద్దఎత్తున పేరుకుపోయాయన్నారు. వాటిని పట్టించుకుని తీర్చే నాధుడే లేడని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే గ్రామాలలో డ్రయినేజీ, వీధిలైట్లు, రోడ్లు, ఇతర మౌలిక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలు చెప్పుకుందామంటే ఇన్‌చార్జి అధికారులు కూడా అందుబాటులో దొరికే పరిస్థితి లేదన్నారు. రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి ప్రజలు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నదని, ఆ సమస్యను ఎలా తీర్చగలరని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలో రుణమాఫీ, రైతుబంధు పథకాలను పాక్షికంగా అమలు చేశారని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం జాబ్ కార్డు లింక్ పెట్టి ఆ పథకాన్ని కూడా అమలు చేయకుండా చూస్తున్నారని విమర్శించారు. గత పాలకులు ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తానని చెప్పి కొందరికి ఇచ్చి చేతులు దులుపుకుంటే ఈ ప్రభుత్వం రూ.12 లక్షలిస్తామని చెప్పి నేటికీ ఆ మాట కనీసం మాట్లాడడం లేదన్నారు. గ్రామాల్లో ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలివ్వాలని, సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రెండు నెలలపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని, ఈ ఉద్యమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య, మధ్యపురం బాలనర్సింహ, కళ్లెం లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల, పట్టణ మహిళా అధ్యక్షుల ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ఆలేరు మండల, పట్టణ మహిళా అధ్యక్షుల ఎంపిక ఆదివారం హైదరాబాదులో నిర్వహించారు. మండల మహిళా అధ్యక్షురాలిగా గ్యాదపాక దీప, పట్టణ అధ్యక్షు రాలిగా పాము అనిత రెండవసారి జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా జాలపు వనజారెడ్డి ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు,కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మల చేతుల మీదుగా నియామకపత్రాలు అందజేశారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన వారికి కాంగ్రెస్ కండువాలు కాప్పి అభినందించారు.



అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఆవులను అక్రమంగా తరలిస్తుండగా సోమవారం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామం వద్ద అక్రమంగా 9 ఆవులను తరలిస్తున్న టీఎస్ 29టీబీ 1849 నెంబర్ గల బొలెరో వాహనాన్ని పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పజెప్పారు. అప్పజెప్పిన బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న ఆవులు సూర్యాపేట నుండి హైదరాబాద్‌లోని బహదూర్‌పేటకు తరలిస్తున్నట్లు డ్రైవర్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న మూగజీవాలను పోలీసులు జియాగూడ గోశాలకు తరలించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మన్మథకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.





సంస్థాన్‌నారాయణపురంలో..

సమస్యల్లో సర్కారు దవాఖాన!

- డీవైఎఫ్ఐ సర్వేలో జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

తాగునీరు,మల మూత్రశాలలు,జనరేటర్, విద్యుత్ బల్బులు,ఫ్యాన్లు, పూర్తిస్థాయి మెడికల్ ఆఫీసర్,సిబ్బంది,108 వాహనం వంటి అసౌకర్యాలతో సర్కార్ దవాఖాన నడుస్తుందని డీవైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రంలో నెలకొన్న సమస్యలపై నిర్వహించిన సర్వేలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయన్నారు. ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రవీనాతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్,సిబ్బంది లేక పోవడంతో ప్రజలకు ప్రభుత్వం చెబుతున్నట్టు వైద్య సేవలందడం లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పలు సౌకర్యాలతో కూడిన నూతన భవనం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అదనంగా ల్యాబ్ టెక్నీషియన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి సౌకర్యం లేకపోవడం వల్ల వివిధ అవసరాలకు అవసరం వచ్చిన రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ బల్బులు లేకపోవడంతో రాత్రివేళ ఆస్పత్రికి వచ్చిన రోగులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు రోగులు చీకట్లో ఉండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మండలంలో పలు గిరిజనతండాలు 31 గ్రామపంచాయతీలో ఉన్నప్పటికీ 108 వాహన సౌకర్యం లేక పోవడంతో వైద్యసేవల కోసం ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే 108 వాహనాన్ని అందుబాటులోకి తేవాలన్నారు. పూర్తిస్థాయిలో డాక్టర్,సిబ్బందిని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం అధికార యంత్రంగా స్పందించకపోతే ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు సుర్వి కిరణ్,ప్రజాసంఘాల నాయకులు దోనూరు నర్సిరెడ్డి,తూపాకుల సాయి,మెడికల్ ఆఫీసర్ రవీనా,సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యకేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చి 24 గంటల వైద్యాన్ని అందించాలి

వలిగొండ: మండలకేంద్రంలో ఉన్న ప్రాథమి ఆరోగ్యకేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చి మండల ప్రజలకు 24 గంటల వైద్యాన్ని అందించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్,మండల అధ్యక్షులు ద్యానబోయిన యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే మా ధ్యేయం అంటుందన్నారు. కానీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని, సరైన వైద్యం అందక ప్రైవేట్ ఆస్పత్రులను పేదలు ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ఈ ఆరోగ్యకేంద్రానికి రోజు సుమారు 200 మంది పేదలు వైద్యం కోసం వస్తున్నారు కానీ ఇది కేవలం 6 బెడ్లకు సంబంధించిన ఆస్పత్రి కావడం, ఇక్కడ కేవలం ఇదరు డాక్టర్లు మాత్రమే ఉండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటితే ఈ కేంద్రంలో ఒక్క డాక్టర్ కూడా ఉండకపోవడంతో నార్మల్ డెలివరీ మినహా మిగతా అన్నిరకాల ఆపరేషన్స్ చేసే అవకాశం లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ఈ ఆస్పత్రిలో ఎక్స్‌రేకు సంబంధించిన సదుపాయం లేకపోవడం, ల్యాబ్ పరికరాలు లేనందున ప్రయివేట్ వారి దగ్గరకు వెళ్లడంతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ ఆస్పత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చి అత్యాధునిక సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు బండమీది సుందరయ్య,ఆకులరాజు, మండలనాయకులు శరాజు లింగస్వామి,నల్లగంటి మల్లేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండలో..

సమస్యలకు నిలయంగా గుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

యాదగిరిగుట్ట: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యలకు నిలయంగా ఉందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి సర్వే చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి దేవస్థానంగా అభివృద్ధి చెందుతున్న, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అనేక సమస్యలు ఉన్నాయని ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యులకు కనీసం మంచినీటి సౌకర్యం లేక సొంత డబ్బులతో మంచినీటిని కొనుక్కొని తాగాల్సిన దుస్థితి ఉందన్నారు. రాత్రి సమయాలలో ప్రథమ చికిత్స అందించడం కోసం అదనపు డాక్టర్ లేకపోవడం అదేవిధంగా ఇద్దరు స్టాప్‌నర్స్‌తో వైద్యం అందించడం సిగ్గుచేటన్నారు. వైద్యం కోసం వచ్చే రోగులకు కనీసం వెయిటింగ్‌హాల్ లేక బయట చెట్ల కింద సేద తీరుతున్న పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా రక్త పరీక్షలకు సంబంధించిన ల్యాబ్ ఉన్న అన్ని రకాల భక్త పరీక్షలు ఇక్కడ జరగక భువనగిరి టీహబ్‌ను నమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సొంత మండలమైనా కనీసం యాదాద్రి దేవస్థానానికి వచ్చే భక్తులకు యాదగిరిగుట్ట మండల ప్రజలకు సరైన వైద్యం అందించకపోవడం వైఫల్యంగా కనిపిస్తుందని విమర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు కల్పించే బాధ్యత స్థానిక శాసన సభ్యులదేనన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఎండి సాజిద్, మండల నాయకులు కోనాపురం ప్రవీణ్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో...

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలు మరువలేనివని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు ఉచిత విద్యుత్తు, 24 గంటల నాణ్యమైన విద్యుత్తును, విద్యాభివృద్ధితో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలన్నంటిని నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మెన్ జడల అమరేందర్‌గౌడ్, బీఆర్ఎస్ భువనగిరి, మండల శాఖ భువనగిరి పట్టణ శాఖ,మాజీ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓల్డేజీ హోమ్‌లో పండ్లు పంపిణీ

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గాజుల నవీన్ ఆధ్వర్యంలో మండలంలోని చీమల కొండూరులో ఉన్న బిజ్జాల లక్ష్మయ్య ఫౌండేషన్ ఓల్డేజీ హోమ్స్‌లో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి పండ్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో..



భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో తెలంగాణ తొలి సీఎంకేసీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. భువనగిరి పట్టణ యువజన విభాగం నాయకులు సయ్యద్ ఆమేర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో ప్రసవించే రోగులకు కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బాలింతలకు కేసీఆర్ కిట్టు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో మళ్ళీ అధికారం బీఆర్ఎస్‌దేనని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ చైర్మెన్ కొలుపుల అమరేందర్, గ్రంధాలయ మాజీ చైర్మెన్ జడల అమరేందర్,పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన అంజనే యులు, మాజీ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య మండల అధ్యక్షులు జనగాం పాండు.కార్యదర్శి ఓం ప్రకాష్ మాజీ కౌన్సిలర్లు ఖాజా అజీమోద్దీన్,నాయకులు కుశంగుల రాజు తుమ్మల పాండు, తాడేం రాజశేఖర్, తాడూరి భిక్షపతి, అతికం లక్ష్మీ నారాయణ,ఎడ్ల సత్తిరెడ్డి, ర్యాకల శ్రీనివాస్, సందెల సుధాకర్,మధుసూదన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సుభాష్ మైనారిటీ నాయకులు ఎండీ ఇస్మాయిల్,ఎండీ రహీం సూరజ్,ఎండీ అంజద్,ఎండీ నయీమ్,ఎండీ అమిర్అలీ, సైదులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రాథమిక వైద్యాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అద్దె భవనంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్



అడ్డగూడూరులో...

నర్రి నరసింహ,మాజీ సర్పంచులు మైల యాదవరెడ్డి,పాండురంగానాయక్, కట్టెల భిక్షపతి,సురేష్,మన్నే చిత్రసేనారెడ్డి,మాజీ ఎంపీటీసీలు దోటిజంగయ్య,గడ్డం పెంటయ్య, అందోజు శంకరాచారి,గ్రామ శాఖ అధ్యక్షులు లారీ భిక్షం,తెలంగాణ బిక్షం,గంగాదేవి సత్తయ్య,బోడ రాజు, లక్ష్మారెడ్డి,రాచకొండగిరి, ఎడ్లసత్తయ్య,బీఆర్ఎస్వీ అధ్యక్షుడు నల్పరాజు రమేష్,పగిళ్ల శ్రీకాంత్,గుమ్మాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్థానిక ఏరియాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండలఅధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, బాలగోని నరసింహ, ఎండి అమేర్, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, బందెల యాదయ్య, జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బత్తుల వెంకన్న, కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, లవణం రాము, బాలగోని శివ, రామిణి లక్ష్మణ్, బొడ్డు అల్లయ్య, ఎండి అజాస్, పెద్ద బోయిన మురళి, జంగిలి నర్సింహ, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు బండ శ్రీనివాస్‌రెడ్డి, మామిళ్ల అశోక్, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు, పున్న వెంకటేశం, ముక్కాముల నరేందర్, మామిళ్ళకుమార్, రాస వెంకటేశ్వర్లు, కంచి నరసింహ, గర్దాస్ కరుణాకర్, బొడ్డుపల్లి రాజు పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ప్రతిఇంటికీ జ్యూట్‌బ్యాగులతో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష,వరిగంటి రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, మాజీ వార్డు సభ్యులు గంజి సందీప్, రాంపల్లి అరుణ్, సోమన నగేశ్, బీఆర్ఎస్ నాయకులు ఎస్కె.యాకు, హైమద్, కోటగోవర్ధన్, షరీఫ్ ,రాంపల్లి రమాదేవి, రేఖల నరసింహ, పండుగ సందీప్,గుల్లని కొండల్, వరిగంటి నాగరాజు, దేవనూరి



భువనగిరిలో..

బాలయ్య, కోట వెంకటేష్ ,బీట్యారి గొల్లని సురేష్, రాములు, బీట్యారి భిక్షపతి,బొమ్మారపు రాములు, బొమ్మారపు నవీన్, వరిగంటి విఠల్, సంగరాజు కొండల్, రాంపల్లి బాలనర్సింహ, రాంపల్లి సుధాకర్, సోమన బాలయ్య, ఎస్కె.అన్వర్, కోట రాములు, సోమన మహేష్, ఎడ్ల వెంకటేశ్, పల్లెపాటి సాయికుమార్, పల్లెపాటి స్వామి, పండుగ నిఖిల్, ఎస్.కె అమర్, ఎస్కె.మహబూబ్, బొమ్మారపు సత్తయ్య, బీట్యారి లోకేష్, బొమ్మారపు మనోజ్, ధనంజయ, చరణ్, మనోజ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆ పార్టీ మండలఅధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. జై తెలంగాణ..లాంగ్ లివ్ కేసీఆర్ అనినినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య,మాజీ జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య,మాజీ పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మార్కెట్ మాజీ చైర్మెన్ మహేంద్రనాథ్,మాజీ ఎంపీటీసీ జనార్దన్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి సత్యంగౌడ్ ,పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి,పట్టణ కార్యదర్శి గజ్జెల్లి రవి, బీఆర్ఎస్ యువ నాయకులు బాలెంల నరేందర్, చిప్పలపెల్లి నరేందర్,బాలెంల రామకృష్ణ,సర్పంచులు కడారి సైదులు,



మోత్కూర్‌లో..

వెంకన్న, కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ బట్ట వెంకటయ్య,బీఆర్ఎస్ నాయకులు గురుమూర్తి, దాసరి బాలరాజు, నర్సిరెడ్డి,బాలెంల అయోధ్య,పూజారి సైదులు,తాళ్ళపెల్లి కృష్ణ పాల్గొన్నారు.

మోత్కూర్ : మున్సిపల్ కేంద్రలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. రాష్ట్రనాయకులు నేవూరి ధర్మేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కేటీఆర్ పిలుపుమేరకు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మెన్లు కొనతం యాకూబ్‌రెడ్డి,మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేందర్‌నాథ్,మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహరెడ్డి, అడ్డగూడూరు మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి మోత్కూర్ మండల కార్యదర్శి గిరగాని శ్రీను, రైతుబంధు మాజీ అధ్యక్షులు కొండ సోములు, మోత్కూర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, అడ్డగూడూర్ మండల కార్యదర్శి సత్యంగౌడ్,మోత్కూర్ బీసీ మండలఅధ్యక్షులు పామునుగుల్ల విష్ణు, మర్రి అనిల్‌కుమార్,మాజీ సర్పంచులు భయాన్ని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, దండబోయినమల్లేష్, కడమంచి వస్తాదు, అండం రాజిరెడ్డి, మండల మహిళా నాయకులు శైలజ,బుషపాక లక్ష్మీ, మెట్టు జానమ్మ ఇంద్రజ్యోతి, దాసరి తిరుమలేష్,ఘనగాని రాజేష్ ,సామ పద్మారెడ్డి, పురుగుల మల్లయ్య, విద్యాసాగర్, కూరెళ్ల పరమేష్,పొన్నెబోయిన మచ్చగిరి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జన్మించిన కారణ జన్ముడు కేసీఆర్ మళ్ళీ సీఎం అవుతారని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొలగొని వెంకటేశ్‌గౌడ్ మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనివాస్‌గౌడ్, బలరాం, శ్రీకాంత్, మల్లేష్, నవీన్, పచ్చం, రమేష్, భారత్, మల్లారెడ్డి, ఉపేందర్, జైపాల్, అనిల్ పాల్గొన్నారు.

2రైటప్‌ః చౌటుప్పల్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకల దృశ్యం

చౌటుప్పల్: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 71వ జన్మదిన వేడుకలను చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని పైలాన్ పార్కులో ఆ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, తాడూరి పరమేష్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, చిన్నం బాలరాజు, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, సుర్వి మల్లేశ్‌గౌడ్, మెట్టు మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌కు చిత్రపటాన్ని తుర్కపల్లి మండలానికి చెందిన ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భాస్కర్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి చిత్రపటాన్ని అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు



రామన్నపేటలో...



సంస్థాన్‌నారాయణపురంలో..



చౌటుప్పల్‌లో...

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 18, 2025 | www.navatelangana.com

భవిష్యత్ తరాల స్ఫూర్తి ప్రదాత కేసీఆర్

బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్



నవతెలంగాణ-మర్రిగూడ

భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,ఉద్యమ సారధి కేసీఆర్ అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు.సోమవారం మండలంలోని ఇందుర్తి గ్రామాల్లో కేసీఆర్ 71 వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ది చెరగని ముద్ర అన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు,స్వీట్లు పంపిణీ చేసి మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్,గ్రామ శాఖ అశోక్,ఏరుకొండ అబ్బాయి గౌడ్,యాదగిరి గౌడ్,గణేష్,లప్పంగి బిక్షం,మైబు,హుస్సేన్,మౌలాలి,రఘు,శివ, అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

పాటిమట్ల ఎక్స్‌రోడ్డులో బస్సులు ఆపాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలోని ఎక్స్‌రోడ్‌లో బస్సులు ఆపాలని సోమవారం మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్స్‌రోడ్డులో బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ఇకపై ఆ ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఆర్టీసీ ఎండి సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.



పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేసేంత వరకు...

పోరాటాలు నిర్వహించాలి

- **మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ డబ్బికార్ మల్లేశ్**



నవతెలంగాణ-మిర్యాలగూడ

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసేంత వరకు సమరశీల పోరాటాలు నిర్వహించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ మహాసభ స్థానిక యూటీఎఫ్ భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకపోవడం శోచనీయన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంగనగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి 1, 28650 కోట్ల ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయకరణ భావజాలను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మంపాటి శంకర్ హెచ్చరించారు. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదు ర్కొంటున్న విద్యారంగా సమస్యలను అధ్యయనం చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను నాయక్. కుర్రసైదానాయక్ మూడవత్ జగన్ ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సూర్య క్రాంతి న్యూమాన్ ప్రసన్న సంపత్ వీరన్న చంటి నాగపుష్ప బురాన్ అఖిల్ బన్నీ చిన్న పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆరోగ్యమైన శిశువుకు జన్మనిచ్చేందుకు గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తహసీల్దార్ అంజిరెడ్డి తెలిపారు. ఆలేరు పట్టణంలో సోమవారం ఆదర్శనగర్‌లో ప్రెగ్నెంట్ ఉమెన్ వల్లభనేని వాణి కృష్ణ స్థానికంగా లేకపోవడంతో, విజయవాడలో ఉన్న ఆమెతో వీడియోకాల్‌లో మాట్లాడారు. అత్తామామలకు, భర్త గణపురం వెంకటేశ్‌లకు గర్భవతిగా ఉన్న ఆమెను సంతోషంగా ఉంచాలని,ఇంటిని ప్రశాంత వాతావరణంలో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, అంగన్వాడి టీచర్ ఝాన్సీరాణి, ఆశాలు జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో పోటాపోటీగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో పోటాపోటీగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నకిరేకల్ మెయిన్ సెంటర్ లో ఏర్పాటుచేసిన వేదికలో ఇరువర్గాలు కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నల్లగాటి ప్రసన్న రాజ్ వర్గం పట్టణంలోని



నల్లగొండలో...

కనకదుర్గ దేవాలయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి వై ఎస్ ఆర్ కాలనీలో మొక్కలు నాటారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వర్గం స్థానిక మెయిన్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన ఆవరణలో మొక్కను నాటారు.అక్కడి నుండి తాటికల్ శివారులోని లయన్స్ క్లబ్ ట్రస్ట్ వృద్ధాశ్రమానికి చేరుకొని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక మెయిన్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రసన్న రాజ్ వర్గీయులు తాటికల్ వృద్ధాశ్రమంలో అన్నదానం, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, స్థానిక మెయిన్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, బొప్పని స్వరలత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ప్రసన్నరాజ్ వర్గంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, నాయకులు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, వంటిపాక సుందర్, ఊట్కూరు ఏడు కొండలు, చిట్యాల రాజిరెడ్డి, మేకల రమేష్, గుండాల మల్లేష్, ముప్పిడి యాదయ్య, చెరుకు వెంకటాద్రి, చింతమల్ల శ్రీను, మండల కృష్ణ, మాచర్ల శంకర్, మండలం సతీష్ పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు జాన్ ప్రేమ్ అధ్వర్యంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. .ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమములో యూనివర్సిటీ నాయకులు రవి, సందీప్,స్వాతి, మమత,రాజు,వెంకన్న త ధితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో..



నకిరేకల్‌లో..

దామరచర్ల : దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి. జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ , మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు , తిప్పన విజయసింహ రెడ్డి ,మాజీ జెడ్పి టిసి హతిరామ్ ,వీరకోటిరెడ్డి , సైదిరెడ్డి ,సత్యనారాయణ , సైదులు , రఫీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో నిర్మించిన ఆర్చి ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో ప్రజల భాగస్వామతో నిర్మించిన ఆర్చిని సోమవారం కాలనీ అధ్యక్ష కార్యదర్శులు తాటి ప్రభాకర్ రెడ్డి ఎంఎస్ఎస్ రాజుమరియు కమిటీ సభ్యులు కాలనీవాసులు కలసి ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి ఎమ్ ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ.. త్వరలో మరో 10 లక్షల రూపాయలతో కాలనీలో కమ్యూనిటీ హాల్ కూడా నిర్మాణానికి కాలనీ వాసుల భాగస్వామ్యంతో కృషి చేస్తామన్నారు కాలనీవాసుల సహకారం ఉంటే ఒక్కొక్కటిగా కాలనీకి కావలసిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి వీలు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ అప్పారావు, బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, రామచంద్ర గౌడ్, గడ్డం వెంకటేశ్వర్లు, సరస్వతి దేవాలయ కమిటీ అధ్యక్షులు పోట్టుమత్తు సోమలక్ష్మి ధర్మారావు, చిట్యాల అనంతరెడ్డి, చంద్రమౌళి దుర్గ ప్రసాద్ కర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్ మాస్టర్‌కు అవార్డు అందజేసిన చిన్న జీయర్ స్వామి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడకు చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ మేకల వెంకటేష్ సోమవారం మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ ముచ్చింతల సమత మూర్తి స్ఫూర్తి కేంద్రంలో సమతా కుంబ్ దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలలో భాగంగా.. ఘంటసాల పవన్ కుమార్ ఆధ్వర్యంలో 3000 మందితో మహాబృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమతా కుంబ్ రామానుజాచార్య 108 బ్రహ్మోత్స వాలలో భాగ ంగా సూర్యాపేట జిల్లా నుంచి తమ వారాహి డాన్స్ అకాడమీని గుర్తించి ఆహ్వానించారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడకు చెందిన... ప్రణవి,శ్రీ మనస్విని, మేళ్లచెరువు బాల తన్మై, వర్షిని, ఇరుగు ధన్యహర్షిని ప్రియ,దేవర్షిని. పాల్గొని నృత్యం చేసినందుకుగాను.. శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం అవార్డు అందజేసి సనాతన ధర్మాన్ని పాటిస్తూ హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ నాట్యంలో మంచి ప్రతిభను కనబరిచినందుకు చిన్నారులను చిన్న జీయర్ స్వామి అభినందించారని ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ మేకల వెంకటేష్ తెలిపారు.



బీఆర్ఎస్ పోరాట ఫలితమే ప్రభుత్వ కులగణన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పులతడకా అని, బీఆర్ఎస్ పార్టీ పోరాట ఫలితంగానే, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడతామని నిర్ణయం తీసుకుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ,ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.బీసీలను తక్కువ సంఖ్య చూపెడుతూ , రెడ్లను ,ఓసీలను ఎక్కువ సంఖ్య చేస్తూ కులగణనలో చూపారని పేర్కొన్నారు. కాంగ్రెస్ వారు కులగణనలో తప్పులు దొర్లాయని, వాళ్లంతా వాళ్ళే మనసు మీదికి తెచ్చుకొని ఒప్పుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగనన తప్పుల తడకగా ఉందని ముందు నుండి బీఆర్ఎస్, ప్రజా సంఘాలతో కలిసి శాస్త్రీయంగా లేదని ఎప్పటికప్పుడు తెలియజేసినప్పటికి,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలనే లక్ష్యంతో చెప్పిన వినకుండా మొండిగా వ్యవహరించిందని చెప్పారు.

శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, ఆలయ నిర్వాహకులు, డప్పులు ,డోలు, శివసత్తుల ఏశాల మధ్య పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, ఆలేరు నియో జకవర్గ ప్రజ లందరూ సుఖ సంతోషాలతో ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, బాలుయాదవ్ పాల్గొన్నారు.





క్రీడల నిర్వహణతో ప్రతిభను వెలికితీయొచ్చు

నవతెలంగాణ-మోత్కూర్

క్రీడలతో మానసిక ఉల్లాసం,ఆరోగ్యం, లభిస్తుందని మోత్కూర్ ఎస్సై డి.నాగరాజు, ఎంఈఓ లీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్స్ క్రీడాపోటీలను ఎస్సై నాగరాజు, ఎంఈఓ గోపాల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ క్రీడలు అన్ని వయస్సుల స్థాయి వారికి ఎంతో అవసరమన్నారు.వివిధ శాఖలలోని ఉద్యోగులు, వివిధరంగాలలోని వ్యాపారులు, యువత, సామాజికవేత్తలు నిత్యం తెల్లవారుజామున ఆటస్థలానికి వచ్చి ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అభినంద నీయమన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వెలిమినేటి. జహంగీర్, మద్దిసోమేశ్వర్, రామచంద్రు, బయ్యని నరసింహ, కే.వెంకటేశ్వర్లు, లింగస్వామి, మర్రి అనిల్‌కుమార్, పోచం సోమయ్య, మోత్కూరు రమేష్, అన్నపు యాకు, ఘనగాని నరసింహ, సొల్లేటి సోమేశ్, కాపర్తి సైమన్, జాషువా ఆధిత్య, పురుగుల శ్రీను, పల్లపుసాయి, అశోక్, సభ్యులు పాల్గొన్నారు.


టాలెంట్ టెస్ట్ బ్రోచరావిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జనని స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన నిర్వహించబోయే టాలెంట్ టెస్ట్-2025 పరీక్షకు సంబంధించిన బ్రోచర్‌లను ఆలేరు పట్టణంలో సోమవారం శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్,ఎవరెస్ట్ హైస్కూల్, ఏకశీల హైస్కూల్,ప్రగతి విద్యాలయంస్కూళ్లలో ఉపాధ్యాయులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మెన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ, సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్‌టెస్ట్‌లో విజయం సాధించిన వారికి మొదటి బహుమతిగా రూ.3016 ఇవ్వనున్నట్టు తెలిపారు.టాలెంట్ టెస్ట్‌పరీక్షలు వీఆర్‌జూనియర్ కాలేజీలో నిర్వహించ నున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్, చైర్మెన్ మైదం భాస్కర్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్, కుంతావత్ కమలాకర్, పేరపు ఆనంద్, జూకంటి సిద్దులు, జూకంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ గవర్నర్ పదవులకు నామినేషన్ల స్వీకరణ

నవతెలంగాణ-నకిరేకల్



లయన్స్ క్లబ్ 320 నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లా 2025-26 సంవత్సరానికి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ నుంచి గవర్నర్ పదవికి పి ఎం జె ఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల, ఉప గవర్నర్ 1 కోసం పీఎం జె ఎఫ్ లయన్ కే.వి. ప్రసాద్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి పి ఎం జె ఎఫ్ లయన్ డాక్టర్ యానాల మోహన్ రెడ్డికి అందజేశారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నకిరేకల్ అధ్యక్షుడు సూర్య ప్రకాశ్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటిరియల్ అధ్యక్షుడు వంటెపాక సోమేశ్, మాజీ జోన్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, చిట్యాల క్లబ్ అధ్యక్షులు రవికుమార్‌గౌడ్, లయన్ క్లబ్ ఆఫ్ రామన్న పేట అధ్యక్షుడు,మాజీ జోన్ చైర్మన్ సిద్దప్ప .లయన్స్ క్లబ్ అఫ్ శాలిగౌరారం అధ్యక్షుడు డెంకల సత్యనారాయణ, చార్టర్డ్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- **మున్సిపల్ మాజీ చైర్మెన్ భార్గవ్**

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మున్సిపల్ మాజీ చైర్మెన్ కనకదుర్గ దేవాలయ అధ్యక్షులు తిరునగర్ భార్గవ్ అన్నారు. కనకదుర్గ దేవాలయ 25వ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం భార్గవ్. నాగలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత 108 కళశాలు. పంచామృతంతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాలను అల మార్చుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు. దాతలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కన్నెగుండ్ల రంగయ్య, అల్లాని రమేష్, గోళ్ళ రామ్ శేఖర్, ఏచూరి నాగేశ్వరరావు, శంకర్, రేపాల లక్ష్మీకాంతం, సుధాకర్, మట్టయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను సోమవారం కలిసి కోరినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో చట్టబద్ధ కల్పించడంతోపాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా 42శాతం రిజర్వేన్లు బీసీలకు కల్పించే విధంగా చట్టబద్ధత చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వాల్సిందేనన్నారు. బీసీలందరు ఐక్యంగా ఉద్యమించి తమ హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



వడపర్తి గ్రామంలో మల్లన్న పండుగ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో మల్లన్న ఎల్లమ్మ జాతర పండుగకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు మాజీ సర్పంచ్ ఎలిమినేట్ కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సన్మానించారు. భిక్షపతి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉడుత ధనకోటి, సంకూరి శ్రీకాంత్, బండి వెంకటేష్, మేడబోయిన వెంకటేష్, రాజు, ఉడుత జంగయ్య, ఐలయ్య మేడబోయిన బాలయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

సుఖప్రసవం కోసం ప్రభుత్వాస్పత్రిలోనే చేరాలి

- **తిథి, నక్షత్రాల పేరుతో డాక్టర్లపై ఒత్తిడి తేవొద్దు**
- **గర్భిణుల గృహాలను సందర్శించిన అధికారులు**

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వాస్పత్రిలో అనేక రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, సుఖప్రసవం కోసం గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలోనే చేరాలని ఎంపీడీఓ భూక్యా యాకుబ్‌నాయక్ అన్నారు.సోమవారం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో ఎంపీడీవో యాకూబ్‌నాయక్, వెల్లంకి గ్రామంలో మండల వైద్యులు డాక్టర్ అశ్వినికుమార్ గర్భిణీ స్త్రీల గృహ సందర్శన కార్యక్రమంలో భాగంగా గర్భిణి స్త్రీలను కలుసుకొని ప్రభుత్వాస్పత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరించారు. తిథి, నక్షతాల పేరుతో డాక్టర్లపై ఒత్తిడి తెచ్చి సీజరింగ్ ద్వారా పిల్లలను కనొద్దని సూచించారు. సుఖ ప్రసవమే మేలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ సాయి, ఎంపీఓ రఉఫ్, హెచ్ఈఓ గోపాల్, హెచ్ఎస్ వాణి, ఏఎన్ఎం రజిత, ప్రశాంత్, హేమలత,సూపర్వైజర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కేసీఆర్‌ను కలిసిన కొట్టం శివ యాదవ్



నవతెలంగాణ-మర్రిగూడ

బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా ఎర్రవెల్లి లోని ఆయన నివాసంలో సోమవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు కొట్టం శివ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ కు పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.పుట్టినరోజున రాష్ట్ర సాధకుడుని కలవడం ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.

బెస్ట్ రైడర్‌కు బహుమతి అందజేత

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అమ్మ నాన్న ఫౌండేషన్ స్వచ్ఛంద సేవసంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు ఎల్వి ప్రసాద్ సోమవారం క్రీడాకారులకు బహుమతులు అందించారు. పెన్‌పహాడ్ మండలం చీదెళ్ళ గ్రామంలో ల క్ష్మి తిరుపతమ్మ గోపమ్మ స్వాము ల జాతర ఉత్సవాల సందర్భంగా తెలుగు రాష్ట్ర మహిళ ఇన్విటేష న్ కబడ్డీ పోటీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోటిలో బెస్ట్ రైడ ర్,డిపెండెర్ కు ఆయన రెండు బ హుమతులు అందించారు ఈ సందర్భంగా పౌండేషన్ వ్యవస్థా పకులు ప్రసాద్ మాట్లాడుతూ అ మ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లకుమారపు నాగరాజు దేవస్దాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ ఎనల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గాను నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె మండలాల ప్రత్యేక అధికారులు ,ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంసిఓలతో వివిధ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయడంలో భాగంగా ముందుగా బ్యాగులలో మట్టి నింపడాన్నీ పూర్తిచేయాలని షెడ్ నెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నర్సరీల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని, నీడ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా నర్సరీలలో ఏ మొక్కలు ఎంత శాతం పెంచాలో ఆ మేరకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నర్సరీల పెంపకంలో చివరిగా నిలిచిన మండలాల అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమీక్షిస్తూ నర్సరీల పెంపకం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి నర్సరీల పెంపకం పై మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 69 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలనపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జనవరి 26 న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన 31 గ్రామపంచాయతీల మాదిరిగానే, తక్కిన గ్రామాలలో జాబితాల



పరిశీలనను ఈనెల 20 లోపు పూర్తి చేయాలని చెప్పారు. జనవరి 26 న ప్రారంభించిన 31 గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శిలు, మేస్త్రీలకు ఇదివరకే వెరిఫికేషన్ గురించి తెలియజేయడం జరిగిందని, అలాగే తక్కిన గ్రామాలలో జాబితా పరిశీలన ఉండాలని అన్నారు. 31 గ్రామాలకు సంబంధించి మొదటి జాబితాలో ఆమోదించబడిన జాబితాను తక్షణమే కలెక్టర్ లాగిన్ కు పంపించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో భాగంగా ముందుగా గుడిసెలు,పూర్తిగా కొత్తగా మార్కౌట్ ఇచ్చిన వాటిని మాత్రమే తీసుకోవాలని ,చెల్లింపులు దశలవారీగా ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ,ఆర్డీవోలు, ఎంపిడిఓలు మండలాల ప్రత్యేక అధికారులు, ఏపీ ఓ, ఎంసీఓలు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి సందర్భంగా గత రెండు వారాలుగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ సోమవారం ప్రారంభం కాగా 25 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. కాగా జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా వివిధ పథకాల కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనుల మంజూరి, పనుల గ్రౌండింగ్, పురోగతి, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరం లేని చోట పనులు మంజూరైనట్లైతే వెంటనే వాటిని రద్దు చేయాలని, పనులు మొదలు పెట్టన చోట మొదలు పెట్టాలని, పనులలో పురోగతి రావాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో .అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఒ శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ వైభవంగా నిర్వహించాలి



- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఈ నెల 19 నుండి 23 వరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం యాదగిరిగుట్ట దేవస్థాన కార్యాలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆలయ ఈఓ భాస్కరరావు, ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు నిర్వహించే స్వామివారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు కేటాయించిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.వీఐపీలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుండి దేవాలయానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని,భక్తులను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను చేయాలని అధికారులకు ఆదేశించారు.భద్రతా ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూసుకోవాలన్నారు.ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలన్నారు.ఆలయ పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, తాగునీటి సదుపాయాలు,మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు.పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు.వాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అత్యవసరమందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. సూదుర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ వారు అదనపు బస్సులు నడపడంతో పాటు,రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు జరిగే మహోత్సవాన్ని భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఏసీపీ రమేష్,మండల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్‌కమిషనర్లు, సంబంధితజిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని దివాళా తీయించిన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు

- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించాయని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విమర్శించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లాకు వెళ్తున్న ఆయనకు చౌటుప్పల్ పట్టణకేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమరెడ్డి తరపున ఉపాధ్యాయ ఓట్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రయివేట్ కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక 11 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. దీంతో కళాశాలల యాజమాన్యాలు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల పరిస్థితి వర్ణణాతీతంగా ఉందన్నారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, మునుగోడు కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, లచ్చిరెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, బాతరాజు సత్యం, పాలకుర్ల జంగయ్యగౌడ్, ఉడుగు యాదయ్యగౌడ్, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, కట్ట కృష్ణ, బుడ్డ సురేశ్, సత్తయ్య, పాండు, నాగరాజు, మల్లేశ్ పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్ డేలో 35 అర్జీలు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా పోలీస్ కార్యాలయంలోసోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 35 మంది ఫిర్యాదులు, సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా మోసపోయిన బాధితుల 4. అర్జీలు సమర్పించినట్లు జిల్లా ఎస్పీ శరచంద్ర పవార్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన నలుగురు బాధితులు నేరుగా పిర్యాదు , ఆరుగురు బాధితులు ఫోన్ కాల్ ద్వారా వారి సమస్యలు తెలియజేశారు .ఎవరైనా బాధితులు సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే 1930 గాని, https:// www. cybercrime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు.ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయగలరని తెలిపారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుమలగిరి పట్టణ కేంద్రంలో సోమవారం తిరుమలగిరి మండల శాఖ దాతల సహకారంతో రూ.50 లక్షలతో నిర్మించుకున్న నూతన సంఘ భవనాన్ని దామోదర్ రెడ్డి ప్రారంభించారు. పెన్షనర్ల పితామహుడు డిఎస్ నకార విగ్రహాన్ని రావెళ్ల సీతారామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మొదటి తారీకున పెన్షన్లు ఇచ్చుట తప్ప తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోతే మార్చి తర్వాత ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ సి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు ఎస్ సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, జిల్లా సహాయ కార్యదర్శులు మందడి పద్మా రెడ్డి, సారంగుల నర్సయ్య, కొడకండ్ల మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి విఠల్ రెడ్డి, తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు జి సుదర్శన్ రావు కార్యదర్శి బనువరి నర్సయ్య, కోశాధికారి పందిరి సత్యనారాయణ వివిధ మండల శాఖ బాధ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

నవతెలంగాణ-మునగాల

హరికిషన్ జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని పీఏసీఎస్ చైర్మెన్ కందిబండ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిల్లంచర్ల హరికిషన్ పుట్టినరోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి మిత్రమండలి మండలి ఆధ్వర్యంలో స్దానిక వైద్యశాల పరువురికి స్వీట్స్ పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు,ఇంకా ముకుందా పురం గ్రామ శివారులో గల ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అనాథ లకు బియ్యం కూరగాయలు ని త్యవసరాలు పండ్లు స్వీట్లు పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చెన్నారెడ్డి, కాసర్ల రంగన్న, నల్లపాటి నాగరాజు, చీకటి శ్రీను, నల్లపాటి శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వజ్రోత్సవం

నవతెలంగాణ - చండూరు

మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రారంభించబడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం వజ్రోత్సవం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఊటుకూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బంగారిగడ్డ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు చాలా అరుదుగా నిర్వహిస్తూ ఉంటారని అన్నారు. మంచి నాణ్యమైన విద్య అందించబడుతూ ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ పాఠశాలలో చదువుకొని హైదరాబాదులో సూపరింటెండెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న ఇడికుడ శ్రీనాథ్ పాల్గొని పాఠశాలలో ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వంగా ఉందని, తన యొక్క గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె వెంకన్న మాజీ ఎంపీటీసీ శ్రీ పల్లె వెంకటయ్య , చండూరు పుల్లెంల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం, సరస్వతి , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ రామలింగయ్య, మాధగోని వెంకటేశ్వర్లు, పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చైర్మన్లు బకరం యాదమ్మ, ఇరిగి రాములమ్మ పాఠశాల ఉపాధ్యాయులు మాజీ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్చి9న శ్రీ తిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ -చిట్యాల

మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవ లగ్న పత్రికను, జాతర తేదీలను సోమవారం ప్రకటించారు. మార్చి 8న పలహార బండ్లు, మార్చి 9న కల్యాణ మహోత్సవం, మార్చి 10న శ్రీ తిరుమల స్వామి రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మెన్ఓర్సు రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, మాజీ ఉప పొట్లపల్లి చిన్నస్వామి, గ్రామ నాయకులు ఏర్పుల గణేష్, ముద్దసాని రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి, నీలకంఠం లింగస్వామి, మాచర్ల యాదగిరి, ఓర్సు శ్రీను, నూతి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

గణితంలో దీక్ష బ్రోచర్ విడుదల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గణిత విభాగం, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఎన్ బి హెచ్ ఎం సహకారంతో మార్చి 17 నుండి 22 వరకు గణితంలో దీక్ష అనే అంశంపై వారం రోజులు జరిగే ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం ఉపకులపతి ప్రొఫెసర్. ఖజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్.అల్వాల రవి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కే. ప్రేమ్ సాగర్, గణిత విభాగ అధిపతి డాక్టర్. మద్దిలేటి పసుపుల, చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సదస్సు స్థానిక అధికారి డాక్టర్. జి. ఉపేందర్ రెడ్డి గణిత అధ్యాపకులు డాక్టర్. డి. ఐమావతి, డాక్టర్. ఎ.శ్రీనివాసు డాక్టర్. ఎన్. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆలయ పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అభయ ఆంజనేయస్వామి ఆలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల గోడపత్రికను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని బాబు ఆలయ నూతన చైర్మన్ కుర్రి గోపయ్య యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు చిత్తలూరి శివయ్య లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం బాబు మాట్లాడుతూ ఈ నెల 23న తాను దాతగా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పద్మావతి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ చైర్మన్ కొర్రి గోపయ్య యాదవ్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గోకుల కృష్ణ యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ -చిట్యాల

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను చిట్యాల కు చెందిన శ్రీగోకులకృష్ణ యాదవ సంఘం నాయకులు సోమవారం నకిరేకల్ లో ఆయన నివాసంలో కలసి సంఘ అభివృద్ధికి, భవన నిర్మాణానికి సహయ సహకారాన్ని అందించాలని కోరారు. యాదవ సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏళ్ళ చంద్రశేఖర్ యాదవ్, కడారి సత్యనారాయణ, సాగర్ల మహేష్, నీల నరేష్, నారబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగిళ్ల లక్ష్మమ్మ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

నవతెలంగాణ- చింతపల్లి

మండలంలోని వింజమూరు గ్రమానికి చెందిన బీఆర్ఎస్‌సీనియర్ నాయకులు నాగిళ్ల బాలయ్య గారి మాతృమూర్తి నాగిల్ల లక్ష్మమ్మ మృతి పార్టీ కి తీరని లోటని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారంవింజమూరు గ్రామంలో నాగిల్ల లక్ష్మమ్మ మృతి దేహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఆయన వెంట దండేటికర్ ప్రసాద్, దండేటికార్ మోహన్ అరెకంటి రాధాక్రిష్ణ, మిడిదొడ్డి లక్ష్మయ్య మిడిదొడ్డి రామస్వామి అరేకంటి మురళీ,విజయ్, ఏర్పుల జంగయ్య పోలే చిన్న బండ్ల కాశయ్య ఉన్నారు.

అలరించిన స్వపరిపాలన వేడుకలు

నవ తెలంగాణ -మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఎంతగానో అలరించాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు. విద్యాధికారులు ప్రజాప్రతినిధులు గా పాత్రలు ధరించి వారిలో అంతర్లీలంగా దాగి ఉన్న ప్రతిభను కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోగులను పరామర్శించిన వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం స్థానిక కామినేని ఆసుపత్రిని సందర్శించి బాచుప్పల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బొక్క కలమ్మ మల్లారెడ్డి తో సహా పలువురు రోగులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య ,ఐతరాజు యాదయ్య ,సట్టు సత్తయ్య జేరిపోతుల భరత్, పుల్లెంల అచ్చాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గ రైస్ ఇండస్ట్రీని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలో ఏర్పాటుచేసిన విజయదుర్గ రైస్ ఇండస్ట్రీ ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమా కృష్ణమూర్తి ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కౌన్సిలర్ లు గాజుల సుకన్య, పన్నాల పావని శ్రీనివాస్ రెడ్డి, రైస్ ఇండస్ట్రీ యాజమాన్యం పాల్గొన్నారు.

బీఓఎస్‌గా డా. బెల్లి యాదయ్య

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖకి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ గా డాక్టర్ బెల్లి యాదయ్య బాధ్యతలు తీసుకున్నారు. ఆయన ప్రస్తుతం నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులుగా, తెలుగులో అసోసియేట్ ప్రొఫెసర్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఆర్ట్స్ సోషల్ సైన్సెస్ కళాశాల డీన్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షురాలు డాక్టర్ అరుణప్రియ, అధ్యాపకులు గంగాధర నరసింహ, డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, అనిత కుమారి పాల్గొన్నారు.

మోసపూరితైన హామీలు ఇవ్వడంలో కేసీఆర్‌ని మించిన ఘనుడు రేవంత్ రెడ్డి

- 33 ఏళ్లు సర్వీస్ చేసిన ఉద్యోగస్తులు గ్రా డ్యూటీ లు, అలవెన్స్ తీసుకోవాలంటే 10శాతం కమిషన్ లంచాలు చెల్లించాల్సిందే
- ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మోసపూరితమైన వాగ్దానాలు చేయడం అమలు చేయకపోవడంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ని మించిపోయాడని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఆయన ఖమ్మం నల్గొండ, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం సోమవారం నల్గొండ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా మిర్యాలగూడలో పర్యటించారు. పట్టణంలోని విఘ్నేశ్వర ఎస్టేట్స్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు ఎన్నికలకు ముందు ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు ఇతర అలవెన్స్ లు వెంటనే ఇస్తానని హామీ ఇచ్చి నేటి వరకు కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు, ఉపాధ్యాయులు వ్యతిరేకంగా ఉన్నారని తన పర్యటనలో బిజెపికి అవకాశం ఇచ్చి ఉంటే బాగా ఉండేదని అనుకుంటున్నారని ఈ ఎమ్మెల్సీ లో బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపిస్తామని ఉపాధ్యాయులు, లెక్చరర్స్ అంటున్నారని చెప్పారు. మోడీ నమ్మకంతో ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా లో బిజెపికి పట్టం కట్టారని చెప్పారు. ప్రభుత్వం లో రిటైర్డ్ ఉద్యోగులు తమ గ్రాడ్యుటీలు తీసుకోవాలన్న 10శాతం కమిషన్ ఇచ్చి తీసుకునే దుస్థితికి వచ్చిందని పేర్కొన్నారు. 2021 నుంచి పిఆర్సీ పథకంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగలో తొక్కారని, మొన్నటి ఎన్నికల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పిబిఎస్ ఫండ్ ను వెంటనే రిలీజ్ చేస్తానని చెప్పారని ఆ హామీ కూడా నేటికి నోచుకోలేదని చెప్పారు .ఇటువంటి పరిస్థితి తన జీవితంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. పార్టీ చెందిన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించడం వలన శాసనమండలి, శాసనసభలో ఉపాధ్యాయ మోడల్స్ స్కూల్స్ సమస్యలను పరిష్కరించేందుకు ఒత్తిడి చేసే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాధినేని శ్రీనివాసరావు, బిజెపి జిల్లా నాయకులు భేటీ సుభాష్ రెడ్డి, పాపారావు, సునీత రెడ్డి, కంకణాల నివేదిత రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బంటు సైదులు, ఎడ్ల సైదులు, కన్మంత్ రెడ్డి అశోక్ రెడ్డి, అధ్యక్షులు బంటుగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు బాపు జాతిపితగా మాజీ సీఎం కేసీఆర్



- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణకు బాపు గా జాతిపితగా కేసీఆర్ నిలబడతాడని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం గుట్టలో ఆయన విలేకర్ల మాట్లాడుతూ ప్రస్తుతం తిరోగమనంలో తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాలు లేకుండా చేయడం ఎవ్వరితరం కాదన్నారు.తెలంగాణ ప్రజలు ఏకం చేసి రాష్ట్రం సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు.రాష్ట్ర ఆవిర్భావంతరం తానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణను దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఏడాది కాలంగా రాష్ట్రంలో దుర్మార్గ పాలన కొనసాగుతోందని విమర్శించారు.మూర్ఖుల చేతిలో తెలంగాణ న లుగుతుందన్నారు.బీసీ కులగణన కూడా చేయలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు.దేశంలో అన్ని రంగాల్లో ప్రసిద్ధిగాంచిన తెలంగాణ ప్రస్తుతం వెనకబడిపోయిందన్నారు. తెలంగాణలో ప్రతి ఇంట్లో ప్రతి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో కేసీఆర్ ఆనవాలు ఉన్నాయన్నారు.తెలంగాణను కాపాడుకోవడానికి మరొక ఉద్యమం నిర్వహిస్తామన్నారు.విద్యార్థుల నుండి వృద్ధుల వరకు ప్రతి వర్గం ప్రజలు కాంగ్రెస్ పాలనలో మోసపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి,బూడిద భిక్షమయ్యగౌడ్,డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎలిమినేటీ సందీప్‌రెడ్డి,చింతల వెంకటేశ్వరరెడ్డి,లింగాల శ్రీకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుట్టలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

యాదగిరి కొండ కింద కమాన్ వద్ద రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సోమవారం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.కేసీఆర్ యాదాద్రిని మహాఅద్భుత కట్టడంగా నిర్మించారని, అందుకే ఇక్కడ ఘనంగా వేడుకలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి,బూడిదభిక్షమయ్యగౌడ్, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, రాష్ట నాయకుడు గడ్డమీద రవీందర్ ,మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ,పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి, మండల నాయకులు గుణగంట్ల బాబురావు, ఆవుల సాయియాదవ్, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం జగదీశ్‌ను పరామర్శించిన సీఎం చీఫ్ పీఆర్ఓ

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొల్లారం జగదీష్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయన్ను సీఎం చీఫ్ పీఆర్ఓ బోరెడ్డి అయోధ్యరెడ్డి సోమవారం పరామర్శించారు.అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యం, పత్తిపాటి రామారావు, బండారి శ్రీను, బండారు రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎండి యూసఫ్ జానికి సన్మానం

నవతెలంగాణ- కేతపల్లి

కేతేపల్లి మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్ జానికి సోమవారం మండలంలోని ముస్లిం సోదరులు ఘనంగా సన్మానం చేశారు. ఎండి యూసఫ్ జానీ నివాసంలో ఈ స్థ మా మండల్ జోడు నిర్వహించారు .ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థన లు నమాజ్ చేశారు .ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి యూసుఫ్ జానీకి మండల ముస్లిం సోదరులు సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో భీమారం గ్రామ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఫరీద్, రహీం, ఇబ్రహీం, కరీం, జానీ మియా, అన్వర్ బావ, జానీ, సిద్ధిక్, మరియు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

పంచాయతీలలో ఆర్థికపరమైన లావాదేవీలు నిర్వహించం మహాప్రభో..

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఆర్థికపరమైన లావాదేవీలు నిర్వహించలేం మహాప్రభో అంటూ సోమవారం వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీ సెక్రెటర్ల సంఘం పిలుపులో భాగంగా మార్చి 1వ తేదీ నుండి పంచాయతీ సెక్రెటరీలు, ఆలేరు మండల అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్‌కు ఆర్థికపరమైన లావాదేవీలు నిర్వహించలేమంటూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాహుల్, రామకృష్ణ, ఇందిర,సర్వర్, కనక రాజు, శ్రీలత, తిరుమలాచారి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

బీజేపీ జిల్లా అధ్యక్షులుగా ఊటుకూరి అశోక్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ అశోక్‌గౌడ్‌ను ఎన్నిక చేయగా రాష్ట్ర సహా ఎన్నికల అధికారి కే.గీతమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఆ పార్టీ మాజీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావును కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం చందుపట్ల వెంకటేశ్వరరావు అశోక్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్,జిల్లా నాయకులు ఎం.నర్సింహారావు, రమాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్‌నాయక్, పాల్గొన్నారు. .

20న చలోహైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిందని కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్. పిలుపునిచ్చారు.సోమవారం యాదగిరిగుట్ట మండలంసాదువెల్లి, కమటంగూడెంలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇంజ శ్రీనివాస్, ఏనుగుల ఉదయ్, ఇంజకుమారస్వామి, ఏనుగుల ఎల్లయ్య, బర్మబాబు, పాకాల నరేష్, కమటం శ్రీహరి, ఏనుగుల నరసమ్మ మాజీ ఎంపీటీసీ సుంకే సుగుణమ్మ, లక్ష్మి, గణేష్,ప్రమోద్, వెంకటరెడ్డి, భుజంగం, నరసయ్య, ఐలయ్య, గణపతి, శ్రావణ్ పాల్గొన్నారు.

అమ్మకు భరోసాతో గర్భిణులకు సమతుల్య ఆహారం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలో హై రిస్క్‌లో ఉన్న గర్భిణీ స్త్రీలకు సమతుల్య ఆహారం అందించడమే అమ్మకు భరోసా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తహసీల్దార్ శివకోటి హరికృష్ణ అన్నారు.సోమవారం హై రిస్క్‌లో ఉన్న గర్భిణీలకు ఇంటికి వెళ్లి న్యూట్రిషన్ కిట్లు అందించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు నిర్వహించి సామాన్య ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాలని సూచించారు. ప్రయివేట్ క్లీనిక్‌ల డాక్టర్ల మాటలు విని సిజేరియన్ చేయించు కోవద్దని గర్భిణీ స్త్రీలకు డిప్యూటీ డీఎంహెచ్వో యశోద సూచించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వెల్మ శేఖర్ రెడ్డి సూచనలతో మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి మండల అభివృద్ధి అధికారి బి.సందీప్‌కుమార్,ఐసీడీఎస్ సూపర్వైజర్ శోభారాణి సూర్యకళ,సువర్ణ డాక్టర్లు నరేష్,సంపత్, సుమ,శివ, ఎంపీఎస్‌డబ్యూ అశ్విని,జ్యోతి స్రవంతి,అన్నపూర్ణ,రజిత,ఆర్‌బీఎస్‌కె డాక్టర్లు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి అడ్డ గూడూరు మండల ఎం.పి.డి.ఓ శంకరయ్య సోమవారం మండలంలోని అజీంపేట గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ శంకరయ్య గర్భిణి భాషబోయిన రమ్య ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు చేయించుకోవడానికి వారిని ఒప్పించారు. అనంతరం న్యూట్రిషన్ కిట్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,పీహెచ్‌సీ సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుతున్నారు



- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్
- జిల్లా వ్యాప్తంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విసిగిపోయారని, తిరిగి కేసీఆర్ పాలన రావాలని వారు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం, మెడికల్ కాలేజ్, ఎస్పి కార్యాలయం, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన కేక్‌లను ఆయన కట్ చేసి మాట్లాడారు. నూతనంగా సూర్యాపేట జిల్లాను ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం, మెడికల్ కాలేజ్, ఎస్పి కార్యాలయం నిర్మాణం చేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, జీడి భిక్షం, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, పుట్ట కిషోర్, నెమ్మది భిక్షం, గండూరి క్రపాకర్, కక్కిరేణి నాగయ్య, మడిపల్లి విక్రమ్, బత్తుల రమేష్, రేణుబాబు,కీసర వేణుగోపాల్ రెడ్డి, సునీల్ రెడ్డి, పూర్ణ శశికాంత్, రఫి,దేశగాని శ్రీనివాస్ గౌడ్, మహిళా నాయకులు కళ్లెపల్లి మహేశ్వరి, కరుణశ్రీ, కనుకు రేణుక తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి: కేసీఆర్ జన్మదిన వేడుకలను తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం ఆవరణంలో జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ దీపిక యుగంధర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి, మొక్కలు నాటి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,గోపగాని రమేష్ గౌడ్ ,దుర్గయ్య మండల పరిధిలోని పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలను సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల మిషన్ భగీరథ ఆవరణంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, మండల నాయకులు మాజీ ఎంపిటీసీ రజిత లింగరాజు, యాదవ్, కొచ్చర్ల బాబు, కొంపెల్లి, రామ్ రెడ్డి,.బిక్కి బుచ్చయ్య, రేసు వెంకటేశ్వర్లు,బత్తుల విద్యాసాగర్ ,కనకటి మహేష్ గౌడ్, లింగమయ్య, బత్తుల విజయకుమార్ వీరమల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండా గాని సోమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ని కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ,మాజీ జడ్పీటిసి దావుల వీరప్రసా యాదవ్ పంది యుగంధర్, తాడూరి రామకోటి, కడారి నరేష్,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు కట్టెల మల్లేష్,దుబ్బాక యల్లం రాజు,గోసుల విజయ్, సంపతి కిరణ్,కసనబోయిన వెంకన్న,కందుల దశరథ రామారావ్,లింగంపల్లి రవీందర్,గడ్డం వెంకన్న,నాయకులు బైరబోయిన పెద్దయ్య, మామిడాల రాజలింగం, కోటమర్తి మల్లయ్య, బైరబోయిన వెంకన్న, చల్లా వేణుదర్ రెడ్డి, బోయిల్ల తిరుమల్, శైలెందర్, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: తెలంగాణ రాష్ట్ర సాధన వ్యక్తి తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికి ఆదర్శప్రాయుడని మాజీ ఎంపీపీ దొడ్డ సురేష్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ అన్నపూర్ణ మాజీ కోఆప్షన్ ఎస్కే జానీ మియా మాజీ సర్పంచ్ కడియాల వెంకటేశ్వర్లు చిలుకూరు పిఎసిఎస్ చైర్మన్ అలస కాని జనార్ధన్ మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య కొడారు రాంబాబు మాజీ గ్రంథాలయ చైర్మన్ అంబాల వెంకటేశ్వర్లు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే పాషా, బిక్షం, ఓబులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్



లిబొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం, పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంచిపెట్టినారు. తదనంతరం ఆసుపత్రిలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, మాజీ సర్పంచి పయిడిమర్రి సత్యబాబు, తాజా మాజీ కౌన్సిలర్స్ మేదర లలిత, కందుల చంద్రశేఖర్, మామిడి రామారావు, అలవాల వెంకట్, షేక్ సాధిక్, సంపెట ఉపేందర్ గౌడ్, చింతల నాగేశ్వరరావు, పిట్టల భాగ్యమ్మ, కర్ల సుందర్ బాబు, మహ్మద్ ఇమ్రాన్ ఖాన్, దొంగరి శ్రీనివాస్, కనగాల శ్రీధర్, కలకొండ గోపయ్య, చీమ శ్రీనివాసరావు, కర్ల నరసయ్య, షేక్ అబ్బుబకర్, మహ్మద్ షాకీర్, చింతల లింగయ్య, బత్తుల ఉపేందర్, సోమపంగు నాగరాజు, షేక్ తాజ్, బచ్చలకూరి నాగరాజు, షేక్ అలీమ్, షేక్ నిస్సార్, షేక్ ఆరీఫ్ , కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, జానీ ఆర్ఫ్, గంధం శ్రీను, బొర్రా వంశీ, గొర్రె రాజేష్, సుంకర అభిధర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండల కేంద్రంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు తీసుకెళ్లిన మన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారి పుట్టినరోజు వేడుకలను చింతలపాలెం మండలంలో ఉన్న రైతులు, రైతు కూలీలు, ప్రజలు ఆధ్వర్యంలో ప్రజానాయకుడు మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎమ్ సత్యనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎమ్ వెంకట రెడ్డి, మాజీ ఎంపీపీ కే వెంకట రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పి శ్రీనివాసరావు, నాయకులు నాగిరెడ్డి, వెంకట రంగారెడ్డి, వి వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

మునగాల: బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రా ష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుం ట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వే డుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కెసిఆర్ రాష్ట్రానికి అందించిన సే వలను కొనియాడారు.ఈ కార్యక్ర మం లో రమేష్,అజయ్ కుమార్ ఆకుపాముల మునగాల సింగిల్ విండో చైర్మన్లు వల్లపు రెడ్డి రామిరెడ్డి, కందిబండ సత్యనారాయణ, మునగాల గ్రామశాఖ అద్యక్షులు వుడుం కృష్ణ, కోలా ఉపేందర్, గడ్డం లింగయ్య, ఎలకా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు బెల్లంకొండ అమర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే ఎల్ ఎన రెడ్డి పచ్చిపాల ఉపేందర్ ములకలపల్లి రాంబాబు పారేపల్లి నరసింహారావు నిర్మల వెంకటేశ్వర్లు నగేష్ రాథోడ్ చంద్రగిరి రాము ఎం లక్ష్మి నర్సు ఎట్టి మల్ల మధు, పులిచింతల చంటి, లక్క వెంకన్న ,ఎం గురవయ్య, శ్రీనివాసాచారి, ఇందిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల కేంద్రమైన గరిడేపల్లి, గారకుంట తండ, కీత వారి గూడెం గ్రామంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, నాయకులు వీరం రెడ్డి, శంబిరెడ్డి, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కీత రామారావు, కడియం స్వప్న, రామ్ సైదులు, మా శెట్టి శ్రీహరి, మన్సూర్ అలీ, పెండెం వెంకట్ రాములు, మేకల శోభన్ బాబు, కడియం నళిని వెంకటరెడ్డి, కడప ఇసాక్, కర్నాటి నాగిరెడ్డి, బులిశెట్టి సుధీర్, గాలి రామకృష్ణ, బానోతు వెంకటేశ్వర్లు, నకిరేకంటి ప్రసాద్, పెరుమాళ్ళ మల్లేశ్వరి, వెంకన్న, పెండెం వీరయ్య గౌడ్, మామిడి వెంకటేశ్వర్లు, ధరావత్ నారాయణ, ఎస్ కే రాజమౌళి, కానుగు నగేష్, బుడిగ లాజర్, కరుణాకర్, నాగ శేఖర్, శ్రీను, గుగులోతు హేమ్లా నాయక్, షాంపూ నాయక్, రవీందర్ నాయక్, జానకి రామ్ రెడ్డి, నరేందర్, రవి, వెంకట్రాం, కోటయ్య, శ్రీనివాస్, నెహ్రూ, నాగార్జున తో పాటు మండల బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వస్తాకొండూరు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల సోమన్న నాయకులు యాట రాజు,పాలబిందెల రాములు,రామగిరి వెంకటయ్య,బట్టమేకల మల్లయ్య, తాటిపెల్లి మల్లేష్, దిండిగాల బిక్షం,మహేశ్వరం శ్రీనివాస్ రెడ్డి,బట్టమేకల పరమేష్,శెట్టిపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూరు: మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ ఆధ్వర్యంలోకేక్ కట్ చేశారు. ఎస్సీబాలుర వసతి గృహంలో విద్యార్థులకు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు మార్కెట్ డైరెక్టర్ అనంతల జంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ,పీఏసీఎస్ డైరెక్టర్ బొబ్బలి యాదిరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు యం.డి బురాన్, దిలాల్ పూర్ గ్రామశాఖ అధ్యక్షులు చొప్పరి గణేష్,ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శిలు బొట్ల శ్రీనివాస్,జిల్లికపల్లి వెంకటేష్, బోట్ల పాండు, బీసీ సంఘం మండల అధ్యక్షులు మల్గ గౌరయ్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగేమధు, భూమండ్ల పరశురాములు సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, టౌన్ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, కొంపెల్లి నరసింహ,బొట్ల కృష్ణ, బుగ్గ నాగరాజు, బొట్ల ప్రశాంత్, పోతుగంటి బిక్షపతి,చీరాల మల్లేష్, వంగపల్లి సురేష్, కొల్లూరి రాజు, నాంపల్లి భాను, రేగు నాగులు, లోడే యాదగిరి, బాల్ద పెద్దాపురం, కార్యకర్తలు పాల్గొన్నారు.